బిర్యానీలో బొద్ధింక..

కొత్తపేట్ 'కృతుంగ' రెస్టారెంట్‌లో ఘటన

ఆర్కేపురం, డిసెంబర్ 4: ఎల్బీనగర్ కొత్తపేట్‌లోని 'కృతుంగ' రెస్టారెంట్‌లో బుధవారం వనస్థలిపురానికి చెందిన సందీప్ అతడి స్నేహితులతో కలిసి బిర్యానీ తినేందుకు వచ్చారు. అయితే వారు తినేందుకు చికెన్ బిర్యానీ ఆర్డర్ చేయగా.. అందులో బొద్ధింకలు ప్రత్యక్షమయ్యాయి. బాధితుడు సందీప్ రెస్టారెంట్ మేనేజర్ జానకిరామ్‌ని ఇది ఏమిటని ప్రశ్నించగా.. ఆయన నిర్లక్ష్యంగా, దురుసుగా సమాధానం ఇచ్చారు. దీంతో సందీప్ జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారి 20 నిమిషాల్లో వస్తానని చెప్పి ఎంతకీ రాకపోవడంతో తిరిగి కస్టమర్ మళ్లీ అతడికి ఫోన్ చేశాడు. సదరు అధికారి ఫోన్ స్విచాఫ్ చేశాడు. దీంతో కస్టమర్ చేసేదిలేక ఆందోళన చేపట్టాడు. అనునిత్యం ఏదో ఒక హోటల్‌లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నా అధికారుల్లో మాత్రం ఎటువంటి చలనం ఉండటంలేదని, తుతూ మంత్రంగా తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

ఓఆర్ఆర్ పై నుంచి పడిన టిప్పర్

- **డ్రైవర్ సజీవ దహనం**
- **గౌడవెల్లి పరిధిలో ఘటన**

అగ్నికి ఆహుతి అయిన టిప్పర్

మేడ్చల్, డిసెంబర్ 4: చెత్త లోడుతో బాహ్య వలయ రహదారి మీదుగా వెళ్తున్న టిప్పర్ ప్రమాదవశాత్తు కిందపడి మంటలు చెలరేగడంతో డ్రైవర్ సజీవ దహనమైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భద్రాచలం జిల్లా ఇల్లెందుకు చెందిన పినబోయిన సందీప్(25) కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాంపల్లిలో నివాసం ఉంటూ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత అతడు మియాపూర్ నుంచి చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలించేందుకు చెత్తను లోడ్ చేసిన టిప్పర్‌ను బాహ్య వలయ రహదారి మీదుగా తీసుకు వస్తున్నాడు. మార్గమధ్యలో మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామ పరిధిలోకి రాగానే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు టిప్పర్ బాహ్య వలయ రహదారి పైనుంచి కింద పడింది. ఆ వెంటనే టిప్పర్ వాహనానికి మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. 100 వాహనానికి సమాచారం రావడంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి అగ్ని మాపక యంత్రం సాయంతో టిప్పర్‌కు అంటుకున్న మంటలను ఆర్పివేశారు. ఈ మంటల్లో డ్రైవర్ సందీప్ సజీవ దహనం అయ్యాడు. డ్రైవర్ మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రేటర్‌లో స్వల్పంగా పెరిగిన ఉష్ణోగ్రతలు

సిటీబ్యూరో, డిసెంబర్ 4(నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. మొన్నటి వరకు సాధారణ స్థాయి కంటే తక్కువకు పడిపోయిన ఉష్ణోగ్రతలు గత రెండు మూడు రోజులుగా సాధారణ స్థాయిని మించి నమోదవుతున్నాయి. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29.0డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 22.2డిగ్రీలు, గాలిలో తేమ 65శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

గంజాయి విక్రయం

- **నలుగురిపై కేసు.. ఇద్దరి అరెస్ట్**

సిటీబ్యూరో, డిసెంబర్ 4(నమస్తే తెలంగాణ):గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 1.50కిలోల గంజాయితో పాటు రూ.17వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆబ్కారీ పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన ముస్తఫా హుస్సేన్, ఇస్లీ కవితు ధూల్‌పేటకు చెందిన గాయత్రి, వరలక్ష్మి వద్ద నుంచి కిలో రూ.11వేలకు గంజాయి కొనుగోలు చేసి, చిన్నచిన్న ప్యాకెట్లలో ప్యాక్‌చేసి ఫతేనగర్, ఒడ్డెర బస్తీలో ఇల్లు అద్దెకు తీసుకుని విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితుల నివాసాలపై దాడులు చేసి ముస్తఫా హుస్సేన్, కవితలను అరెస్టు చేశారు. వారి నుంచి 1.50కిలోల గంజాయి, రూ.17వేల నగదు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో గంజాయి సరఫరా చేస్తున్న ధూల్‌పేటకు చెందిన గాయత్రి, వరలక్ష్మిలపై కూడా కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా.. గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన కవితపై గతంలో కేసులు ఉన్నాయని, తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసిన సందర్భాలున్నట్లు అధికారులు తెలిపారు. తరచూ గంజాయి కేసుల్లో పట్టుబడుతున్న కవితకు న్యాయస్థానం రూ.9లక్షల జరిమానా విధించగా ఇటీవలనే జరిమానా చెల్లింపు, రోజులు గడవక ముందే మళ్లీ గంజాయి విక్రయాలకు పాల్పడుతూ పట్టుబడటం గమనార్హం.

శాట్స్ రెగ్యులర్ ఉద్యోగుల నిరసన

శాట్స్ కార్యాలయంలో నిరసనలో పాల్గొన్న టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌రావు, కార్యదర్శి ముజీబ్

హైదరాబాద్, ఆట ప్రతినిధి డిసెంబర్ 4: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇచ్చినందుకు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌రావు, కార్యదర్శి ముజీబ్‌ల తోపాటు శాట్స్ ఉద్యోగుల నాయకుడు శ్రీనివాస్, పద్మ తదితరులు నిరసన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కింద తమకు ఉద్యోగ బాధ్యతలివ్వడం ప్రభుత్వ రూల్స్‌కు వ్యతిరేకమని, ఈ విషయాన్ని పరిశీలనలోకి తీసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కోచ్‌ల కింద లైజన్ ఆఫీసర్‌గా డ్యూటీలు వేయగా.. వారి కింద రెగ్యులర్(శాశ్వత) ఉద్యోగులను అసిస్టెంట్స్‌గా పని చేయమని ఆర్డర్ ఇవ్వడమేంటని నిరసన తెలిపారు.

అక్రమాలకు కేరాఫ్ ఎక్సైజ్ శాఖ

ఆఫీస్ సూపరింటెండెంట్ సయ్యద్ ఓమర్‌అలీ అవినీతి లీలలు

సమావేశంలో మాట్లాడుతున్న యుగంధర్‌గౌడ్

రవీంద్రభారతి, డిసెంబర్ 4: అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ ఎక్సైజ్ శాఖ ఆఫీస్ సూపరింటెండెంట్ సయ్యద్ ఓమర్‌అలీ అని కమిషనర్లు, ఆఫీసర్లు వస్తుంటారు పోతుంటారు కాని.. ఓమర్ అలీ మాత్రం ఏడాదిగా కాదు ఏకంగా 20 ఏండ్లకు పైగా ఒకేచోట విధులు నిర్వహిస్తున్నాడని, సీఐలు, ఎస్ఐలు ఆయన పేరు చెబితేనే వణికిపోతున్నారని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అడిగినంత ముట్టజెప్పకపోతే పదోన్నతులనే రివర్స్ చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. ఎవరూ వేలు పెట్టలేని సర్వీస్ బుక్కులో కూడా పుట్టిన తేదీలు మార్పులు చేసిన ఘనుడని, సీనియార్టీ లిస్టులోనూ భారీగా అవకతవకలకు పాల్పడి చాలా మందికి అన్యాయం చేశారని, 2005 వరకు ప్రమోటీవ్స్, ఆ తర్వాత డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ మాత్రమే తీసుకొని జీవితాలతో చెలగాటమాడుతున్నారని, ఓమర్‌అలీ అక్రమాలపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. చర్యలు తీసుకోకుంటే బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో సయ్యద్ ఓమర్ అలీ అవినీతి లీలలపై పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని చెప్పారు. ఈమేరకు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో ఓమర్ అలీ అక్రమాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశామని చెప్పారు. కార్యక్రమంలో రామ్మూర్తి గౌడ్, సాయిబాబా, రఘురాంగౌడ్, వెంకట్, వెంకన్న, పి.బడేసాబ్, మహేశ్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

సిటీబ్యూరో, డిసెంబర్ 4(నమస్తే తెలంగాణ): దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. దివ్యాంగులు పట్టుదలతో అన్ని విధాల మరింత ఉన్నతంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా బుధవారం ఖైరతాబాద్ జోన్ జూబ్లీహిల్స్ సీఎంటీఐ ట్రైనింగ్ సెంటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌లతో కలిసి దివ్యాంగులకు ఉపకరణాలు, ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు తదితరాలను పంపిణీ చేశారు. 30 సర్కిళ్లలో గుర్తించిన 3,619 మంది దివ్యాంగులకు రూ.3.15 కోట్ల విలువ గల 7,576 సహాయ పరికరాలు, ఉపకరణా లు పంపిణీ చేస్తున్నట్లు అడిషనల్ కమిషనర్ (యూసీడీ) చంద్రకాంత్‌రెడ్డి చెప్పారు. డి ప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఆర్వీ లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, లబ్ధిదారులు, దివ్యాంగులు, స్థానికులు పాల్గొన్నారు.

చెత్త సేకరణకు రిక్షాలు అందజేత

సిటీబ్యూరో, డిసెంబర్ 4(నమస్తే తెలంగాణ):పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలో శుభ్రతను మెరుగుపర్చేందుకు కీలక చర్యలు చేపట్టిందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు రిక్షాలు పంపిణీ చేశారు. నగర పరిశుభ్రతకు 1500 చెత్త రిక్షాలు(ట్రై సైకిళ్లు) కొనుగోలు చేసి ప్రతి సర్కిల్‌కు 50 చొప్పున అందించినట్లు మేయర్ తెలిపారు. అదేవిధంగా 1500వీల్‌బారోల్ కొనుగోలు చేసి.. ప్రతి సర్కిల్‌కు 50 వీల్ బారోల్‌ను అందుబాటులో ఉంచామన్నారు. జూబ్లీహిల్స్ సర్కిల్ మెడికల్ ఆఫీసర్ భార్గవ్ నారాయణ, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఫంక్షన్‌కు వెళ్లొచ్చేసరికి ఇంట్లో చోరీ

కాచిగూడ, డిసెంబర్ 4: గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు, నగదు దొంగిలించిన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. డీఐ సీహెచ్.సురేశ్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ కుద్బిగూడ ప్రాంతానికి చెందిన కృష్ణయాదవ్ కుమారుడు ఉమాకాంత్‌యాదవ్ మంగళవారం కుటుంబసభ్యులు ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి రాత్రి ఇంటికి వచ్చారు. ఇంటి తలుపులు తీయగా.. ఇల్లంతా చిందరవందరగా ఉండి ఇంట్లోని బీరువా తాళాలు పగులగొట్టి, అందులో ఉన్న రూ.3లక్షలు, తులం బంగారం ఆభరణాలను దుండగులు దొంగిలించారు. వెంటనే ఉమాకాంత్ కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కాచిగూడ డీఎస్సై సురేశ్‌కుమార్, క్లూస్‌టీం, ఫింగర్‌ప్రింట్స్ సిబ్బంది వివరాలను సేకరించారు. నిందితుడి ముఖం సీసీ పుటేజీల్లో స్పష్టంగా కనిపించడంలేదని, ఆ సమయంలో ఆ విధిలోకి ఎవరెవరు వచ్చారనేదానిపై ప్రజలను పోలీసులు ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ద్విచక్రవాహనాలు, కార్ల చోరీ.. పాత నేరస్తుడి అరెస్టు

ఎల్బీనగర్, డిసెంబర్ 4: ద్విచక్ర వాహనాలు, కార్లను చోరీ చేస్తూ తప్పించుకు తిరుగుతున్న ఓ పాత నేరస్తుడిని చైతన్యపురి పోలీసులు అరెస్టు చేశారు. చైతన్యపురి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ గురుస్వామి కథనం ప్రకారం.. హైదరాబాద్ గోల్కొండకోట ప్రాంతానికి చెందిన సయ్యద్ సాహిల్(23)ను చైతన్యపురి పోలీసులు అరెస్టు చేశారు. గతంలో సాహిల్ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోని పది పోలీస్‌స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడు. అయినా చోరీలు మానకపోవడంతో సాహిల్‌ను చైతన్యపురి పోలీసులు అరెస్టు చేసి అతడిని నుంచి యమహా, స్ప్లెండర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌లు, ఒక టాటా నెక్సన్ కారును రికవరీ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఉద్యోగాల పేరుతో మోసం..వ్యక్తి రిమాండ్

కాచిగూడ,డిసెంబర్ 4:విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని మభ్యపెట్టి డబ్బులు దండుకున్న వ్యక్తిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ కె.చంద్రకుమార్ తెలిపిన ప్రకారం.. అల్వాల్ ప్రాంతానికి చెందిన అశోక్ కుమారుడు వెల్లంకి సాయికిరణ్(34)గత కొన్నేళ్లుగా నగరంలోని పలు ప్రాంతాల్లో వెల్లంకి కన్సల్టెన్సీ పేరుతో కంపెనీ నడిపిస్తున్నాడు. ఉద్యోగ రీత్యా విదేశాలకు పంపిస్తానని అనేక మంది నుంచి రూ.30లక్షలు వసూలు చేశాడు. నెలలు గడుస్తున్నా విదేశాలకు పంపించడం లేదు. అలాగే నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వడం లేదని బాధితులు పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో కాచిగూడకు చెందిన బాధితుడు విష్ణు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో బుధవారం సాయికిరణ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్సై సురేశ్‌కుమార్ తెలిపారు.



AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్, # 5-2-183/184, మోతి స్క్వేర్, 3వ అంతస్తు, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్-500 003.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, NPC-1, TTC ఇండస్ట్రియల్ ఏరియా, ముగ్లన్‌సీ రోడ్, ఎయిరోలి, నవీ ముంబాయి-400708. నమోదిత కార్యాలయం: "త్రిసూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006

సవరణ

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటనకు సవరణ

రుణగ్రహీత వట్టెం వెంకట నీతా రామాంజనేయులును రిఫర్ చేస్తూ 30.11.2024న ఈ వార్తాపత్రికలో ప్రచురించబడిన వేలం అమ్మకం ప్రకటనలో ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. ప్రచురించబడిన దానికి బదులు ఆస్తిని దిగువ తెలిపిన విధంగా చదువుకోగలరు.

ఆస్తి వివరణ

SRO, బంజారాహిల్స్ సేల్ డీడ్ డాక్యుమెంటు నం. 471/2017 ప్రకారం శ్రీమతి వట్టెం వెంకట నాగ లక్ష్మి పేరున గల ఆస్తి యొక్క సరిసమాన తనఖా. SRO, బంజారాహిల్స్ హైదరాబాద్ సమక్షంలో రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నం. 471/2017 ప్రకారం శ్రీమతి వట్టెం నాగ లక్ష్మి భర్త శ్రీ వట్టెం వెంకట నీతారామాంజనేయులు పేరున ఉన్న, ఈ డీడ్‌లో భాగంగా ఉన్న, హైలైట్ చేయబడిన జతచేయబడిన దాని ప్రకారం సరిహద్దులు గల, హైదరాబాద్, ఖైరతాబాద్, రోడ్ నెం.1 బంజారాహిల్స్ సర్వే నెం.116/2, ప్లాట్ నెం.01 మరియు 08, ఇం.నెం.8-2-470/1 మరియు 8-2-470/8 వద్ద గల, 207.52 చ.గజాలు విస్తీర్ణం భూమి అవిభాజ్య వాటా కలిగిన, 5272 చ.అ. (యజమాని వాటా) కలిగిన పైన తెలిపిన దాత (భూమి యజమాని) వాటాలో దిగువ తెలిపిన విస్తీర్ణంలో, ఎమ్‌సిఎమ్ టైమ్స్ స్క్వేర్ పేరున మరియు శైలిలో నిర్మించబడిన కమర్షియల్ స్పేస్ యావత్తు, సరిహద్దులు దిగువ విధంగా ఉన్నవి:

షాప్ నెం.208-షెడ్యూల్ ఆస్తి: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.1 వద్ద గల, ఎమ్‌సిహెచ్ నెం.8-2-470/1 మరియు 8-2-470/8 కలిగిన ఆవరణలో, 25.00 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటా కలిగిన అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 424 చ.అ.విస్తీర్ణం, షాప్ నెం.208 యావత్తు, ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి షాప్, దక్షిణం: కారిడార్, తూర్పు: 10' వెడల్పు సర్కులేషన్, పడమర: ఖాళీ

షాప్ నెం. 224-షెడ్యూల్ ఆస్తి: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.1 వద్ద గల, ఎమ్‌సిహెచ్ నెం.8-2-470/1 మరియు 8-2-470/8 కలిగిన ఆవరణలో, 37.52 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటా కలిగిన అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 850 చ.అ.విస్తీర్ణం, షాప్ నెం.224 యావత్తు, ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి షాప్, దక్షిణం: కారిడార్, తూర్పు: 10' వెడల్పు సర్కులేషన్, పడమర: ఖాళీ,

షాప్ నెం.308-షెడ్యూల్ ఆస్తి: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.1 వద్ద గల, ఎమ్‌సిహెచ్ నెం.8-2-470/1 మరియు 8-2-470/8 కలిగిన ఆవరణలో, 30.00 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటా కలిగిన మొదటి అంతస్తులో 621 చ.అ.విస్తీర్ణం, షాప్ నెం.308 యావత్తు, ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి షాప్, దక్షిణం: కారిడార్, తూర్పు: 10' వెడల్పు సర్కులేషన్, పడమర: ఖాళీ

షాప్ నెం.324-షెడ్యూల్ ఆస్తి: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.1 వద్ద గల, ఎమ్‌సిహెచ్ నెం.8-2-470/1 మరియు 8-2-470/8 కలిగిన ఆవరణలో, 60.00 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటా కలిగిన మొదటి అంతస్తులో 1775 చ.అ.విస్తీర్ణం, షాప్ నెం.324 యావత్తు, ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి షాప్, దక్షిణం: పొరుగువారి షాప్, తూర్పు: ఖాళీ, పడమర: 10' వెడల్పు సర్కులేషన్

షాప్ నెం.3-షెడ్యూల్ ఆస్తి: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.1 వద్ద గల, ఎమ్‌సిహెచ్ నెం.8-2-470/1 మరియు 8-2-470/8 కలిగిన ఆవరణలో, 55.00 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటా కలిగిన మూడవ అంతస్తులో 1602 చ.అ.విస్తీర్ణం, షాప్ నెం.3 యావత్తు, ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: పొరుగువారి షాప్, తూర్పు: 10' వెడల్పు సర్కులేషన్, పడమర: ఖాళీ.

30.11.2024న ఇవ్వబడిన ఈ ప్రచురణ ఇతర వివరాలలో ఎలాంటి మార్పు లేదు.

తేది: 29-11-2024, ప్రదేశం: సికింద్రాబాద్.

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-335868

GOLD FINANCE

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326601

CHITS & DEPOSITS

★ప్రముఖ చిట్‌ఫండ్ (Since 45 years)లో 2 లక్షల నుండి 1 కోటి రూపాయల వరకు చిట్స్ కలవు. 10 నెలలు, 20 నెలలు. Spot కమిట్‌మెంట్ ఇవ్వబడును. ఫోన్: 8464919899. NT-326882

మహాదేవ టూర్స్

★మహాదేవ టూర్స్: కాశీయాత్ర-17/02, 02/03, ముక్తినాథ్-14/03, చార్‌ధామ్-04/05. సంప్రదించండి @ 9676637578. NT-326611

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-339312

PLOT FOR SALE

★DTCP Approved Layout Kadthal Fourth City పరిధిలో గజం: 8,000/- only. Contact No: 6300902677. RRRకి లోపల. NT-326812

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

LAND FOR SALE

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ పైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

TRAINING

★ఫొటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటివద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: +91 7382075928. NT-339338

WANTED

★RTC 'X' రోడ్స్, గాంధీనగర్ బాయ్స్ హాస్టల్‌లో వంటమాస్టర్, హౌస్‌కీపింగ్‌కు, ఊడ్చుటకు, కడుగుటకు స్త్రీ/పు భార్యాభర్తలైన కావలెను. మంచి జీతం + ఉచిత వసతి + భోజనం. Ph: 9292101119. NT-326844

CHANGE OF NAME

★I, BOMMISHETTY VIJAYA LAKSHMI, W/o. Bommisetty Naga Satyam, R/o. 1-39/3/1/b/1, Shankar Nagar Colony, Serilingampally Mandal, Rangareddy Dist.-500 050 have Changed My Name to BOMMISETTY LAKSHMI KOTAMMA for all purposes. NT-12526

★I, SALIYA BANU, D/o. Mohammed Mohiuddin, R/o. 1-4-586/92/1/A, Bholakpur, Musheerabad, Hyd., TS-500 020, have Changed My Name as SALEHA BANU, W/o. Mohammed Anwar for all purposes. NT-99190

★I, AHSAN HUSSAIN AHMED, S/o. Irshad Hussain Ahmed. C/o. Bait UL Irshad EWSH87, APHB, 17-1-376/62, Santhosh Nagar Colony, Saidabad, Hyd-500 059. My Mother incorrect Name in Passport is SHAKERA BANO, correct Name is SHAKERA IRSHAD. NT-335879

★I, VIJAY PAL SINGH, S/o. Kulwant Singh Dhami, R/o. Flat No. 1403, Tower-A, Vajra Jasmine County, Financial Gachibowli, KV Rangareddy, Telangana-500 032. Changed My Minor Son's Name from AKSH SINGH alias AKSH AADITYA SINGH to AKSH AADITHYAA SINGH aged 17 Years. NT-326883

★I, MOOLA SAMBA SIVA RAO, S/o. Moola Kotireddy, R/o. H.No. 2-282, Basappacamp Sarapaka Village, Burgampahad Mandal, Sarapaka, Bhadradri Kothagudem, Telangana-507 128. I have Changed from MOOLA SAMBA SIVA RAO to MOOLA SAMBA SIVA REDDY. NT-326884

CHANGE OF NAME

★I, PULA VARUDHINI, W/o. Poosarla Rama Moorthy, R/o. North 304, Vamsy Span Collective Homes, Mayur Marg, Begumpet, Hyderabad, have Changed My Name to POOSARLA VAROODHINI for all purposes. NT-8925

★I, GHOUSIA BEGUM, W/o. Late Syed Sohrabuddin Ahmed, R/o. H.No. 11-3-22/A, Mallepally, Passport bearing No: M2227692. Hereby Change My Spouse Name SOHRABUDDIN SYED to SYED SOHRABUDDIN AHMED for all future purposes. NT-326843

★I, LAXMI DEVAMMA, W/o. JC-81705K Sub Maj/Hony Lt Bonkur Siva Nagi Reddy (Retd.), R/o. H.No. 36-116, Defence Colony, Sainikpuri (PO), Secunderabad-094 (TS), have Changed My Name & Date of Birth from LAXMI DEVAMMA (Existing Name) to BONKUR LAXMI DEVAMMA (New Name) and Date of Birth 1947 (Old) to 15 Aug., 1947 (New) vide Affidavit Dated 09 Nov., 2024 for all purpose. NT-339349

★I, MANYAMGARI AYYAPPA, S/o. Manyamgari Narasimha, R/o. H.No. 3-9-600/1, Road No. 1, Balaji Nagar, Near thangrilla Homes, Mansoorabad, PO: Bandlaguda, RR Dist., TS-68, hereby inform that My Name mentioned in My SSC Educational Certificate as MANYAMGARU AYYAPPA, S/o. Manyamgaru Narasimha and as per Aadhar, Bank Account MANYAMGARI AYYAPPA, S/o. Manyamgari Narasimha, both Names are belong to me. NT-326885

LOST

★I, VENIGALLA VENKATA RATNAM, R/o. Plot No. 74, Old Vasavi Nagar, Karkhana, Secunderabad. I have Lost My property Original Document No. 1206, Dt: 05-05-1978, issued from SRO Secunderabad. If found, please return